**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18.09.2018.**

**<u>ట్యాబ్ మరియు ఐ ఫోన్‌ను దొంగిలించిన కేసులో నిందితుడికి 5 నెలల జైలు శిక్ష</u>**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.142/2018 సెక్షన్ 380 ఆర్ 411 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన విధ్యాధరపురానికి చెందిన షేక్ సుభానీ(19)పై ది.18.09.2018న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితుడుకి 5 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.28.02.2018వ తేది ముప్పసాని రమేష్ అను అతను తన కాలేజ్ బ్యాగ్‌ను రాత్రి 10 గంటల సమయంలో తను ఉంటున్న ఇంటి హాలులో పెట్టి ఇంటికి తాళాలు వేసి బెడ్ రూములో నిద్రిస్తుండగా తన ఇంటికి ఉత్తరం వైపున క్రొత్తగా నిర్మిస్తున్న ఇంటినుండి వారి ఇంటిలోకి పై నిందితుడు ప్రమవేసించి ఇంటిలోని కాలేజ్ బ్యాగ్‌లోని ట్యాబ్ మరియు ఐ ఫోన్‌ను దొంగిలించడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి తన బ్యాగ్‌లోని ట్యాబ్ మరియు ఐ ఫోన్‌ను దొంగిలించినట్లు ముప్పసాని రమేష్ ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుపై హెచ్.సి శ్రీ వి.వెంకటేశ్వర రావు గారు కేసు నమోదు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా ట్యాబ్ మరియు ఐ ఫోన్‌ను దొంగతనానికి పాల్పడిన నిందితుడు విధ్యాధరపురానికి చెందిన షేక్ సుభానీ(19) గుర్తించి అతన్ని ది.06.04.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నిందితుడైన విధ్యాధరపురానికి చెందిన షేక్ సుభానీ(19)పై నేరం రుజువు కావడంతో 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గారు ది.18.9.18న ఇతనికి 5 నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

-- xx --